# ఆర్టిసికి ముప్పగా 'జిసిసి'

- ఉద్యోగ భద్రతపై నీలినీడలు
- టికెట్ ధరలపై సంస్థ పట్టుకోల్పోయే ప్రమాదం
- వెట్ లీజుతో డ్రైవర్ల ఉపాధి ప్రశ్నార్థకం
- సర్వీసు నిబంధనలపైనా ప్రభావం




**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

ఎపిఎసఆర్‌టిసిలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు ప్రతిపాదించిన గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జిసిసి) పద్ధతి ఆసిడి ఉద్యోగ భద్రతను ప్రశ్నార్థకం చేయనుంది. టికెట్ ధరలపై సంస్థ పట్టుకోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. ప్రయాణికులపై పెనుభారం పడుతుంది. ఇది అంతిమంగా ప్రజా రవాణా వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీయనుంది. ఆర్‌టిసి ఉన్నులు పోయి.. ఉద్యోగాలూ పోయి ప్రజలపై భారం పడటం తప్ప ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదని ఉద్యోగ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిసిసి పద్ధతిలో ఆర్‌టిసి సంస్థ.. ప్రైవేటు బస్సులను కిలోమీటర్ల లెక్కన లీజుకు తీసుకోనుంది. ఈ విధానంలో బస్సుల యాజమాన్యం, నిర్వహణ, డిపోలలో మెయింటైన్ చేయడం (ఛార్జింగ్ మౌలిక వసతులు, బ్యాటరీల నిర్వహణ వంటివి) ప్రైవేట్ ఆపరేటర్లే నిర్వహిస్తారు. దీనికి అవసరమైన ఏర్పాట్లన్నీ ఆర్‌టిసి చేసి పెడుతుంది. ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న కొన్ని బస్సుల్లో డ్రైవర్లను కూడా ప్రైవేట్ సంస్థే తీసుకుంటుంది. ప్రైవేటుకు అప్పగించిన డిపోల్లో డ్రైవర్లు, కండక్టర్లు అక్కడ సంస్థకు చెందిన బస్సులను తీసుకుని వేరే డిపోకు వెళ్లిపోవడమే. అలాగే ఆర్‌టిసి సంస్థ బస్సుల్లో కండక్టర్లను నియమించడం, రూట్లను కేటాయించడం, టికెట్ ధరలను నిర్ణయించడం, కలెక్షన్ బాధ్యతలు చూసుకుంటుంది. ఇందులో ప్రైవేట్ సంస్థ నడిపే ప్రతి కిలోమీటర్‌కు బస్సుకు రూ.72.55 పైసలు ఇస్తుంది. ఆర్‌టిసికి ఇప్పటి వరకూ వస్తున్న ఆదాయపు లెక్కలను ఇప్పుడున్న ధరల ప్రకారంగా లెక్కలేస్తే ప్రీశ్రత ప్రథకం అమలు తరువాత కిలోమీటరుకు రూ.50 వరకూ పెరిగింది. ఎలక్ట్రిక్ బస్సులకు మాత్రం రూ.72.55 పైసలు చెల్లించడం అంటే అదనంగా రూ.22.55 పైసలు ఆర్‌టిసిపై భారం పడుతుంది. ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో కిలోమీటరుకు రూ.0.50 పైసలు అదనంగా పడ్డా భరించలేని స్థితిలో సంస్థ ఉంది. మరి అదనపు ఖర్చు ఎక్కడ నుండి తీసుకొచ్చి చెల్లిస్తారనేది ఒక ప్రశ్నగా ఉంది. మరోవైపు బస్సులు కొనుగోలుపై కేంద్రం ఇచ్చే సబ్సిడీ ప్రైవేటు ఆపరేటరుకు వెళుతుంది. అంటే ప్రైవేటు బస్సుల్లో ఛార్జీలు అయినా పెంచాలి.. లేదా ఆర్‌టిసి అయినా నష్టపోవాలి. పరోక్షంగా ప్రజలపై భారం వేయక తప్పని పరిస్థితి వస్తుంది. ఎలక్ట్రిక్ బస్సులను రాబోయే కాలంలో 5 వేల వరకూ పెంచాలనేది ఒప్పందంలో భాగంగా ఉంది. ఇప్పుడు 1,050 బస్సులు ఏర్పాటు చేస్తే వాటిల్లో 300 తిరుపతికి కేటాయించారు. ఇవి కాకుండా రూట్లు అనేక బస్సులను పెంచుకునేలా వెళతారు. ఇలా వెళ్లికొద్దీ ఆర్‌టిసిపై ప్రస్తుతం భారం పెరుగుతుంది. దీన్ని అంతిమంగా టికెట్ ధరను పెంచి ప్రజల నుండి వసూలు చేస్తారు. ఒప్పందం ప్రకారం ధరలు పెంచుకుంటూ పోతే భవిష్యత్తులో టికెట్ ధరలపై ఆర్‌టిసి పట్టుకోల్పోయే ప్రమాదమూ ఉంది. దీని ప్రభావం 55 వేలకు పైగా ఆర్‌టిసి సిబ్బంది భవిష్యత్తుపై పడనుంది. అసలు సంస్థకు అస్సులిస్తే ఇబ్బంది లేదని, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి నిర్వహించాలని చెప్పడం అంటే క్రమంగా ఆర్‌టిసిని ప్రైవేటీకరించే ప్రమాదం ఉందని ఉద్యోగ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పర్యాటక బోటును పరిశీలించి అక్కడి సమీక్ష జరుపుతున్న ఆర్‌డీఒ స్వాతి

## పర్యాటక బోట్ల తనిఖీ

**ప్రజాశక్తి - దేవీపట్నం (పోలవరం జిల్లా)**

ఈ నెల 12న 89 మంది పర్యాటకులతో బయలుదేరి వెళుతూ సాంకేతిక లోపంతో గోదావరి మధ్యలో పాత దేవీపట్నం వద్ద ఆగిపోయిన శ్రీ లక్ష్మి పర్యాటక బోటు ఘటన విషయమై రంపచోడవరం ఆర్‌డిఒ స్వాతి... ఆ బోటు యజమానులతో సోమవారం సమావేశమయ్యారు. తొలుత ఆమె గండి పోచమ్మ బోటింగ్ పాయింట్‌ను పరిశీలించారు. పర్యాటక బోట్లను తనిఖీ చేశారు. అనంతరం శ్రీ లక్ష్మి పర్యాటక బోటు ఆగిపోవడానికి కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ బోటులోని ప్రొపెల్లర్ పంకాలో తాడు చుట్టుకుపోవడంతో బోటును ఆపేశామని ఆర్‌డిఒకు బోటు యాజమాన్యం వివరణ ఇచ్చింది. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండు రోజుల తర్వాత ట్రయల్ రన్ నిర్వహించి పర్యాటకానికి అనుమతులు ఇస్తామని తెలిపారు. ఆమె వెంట పర్యాటక శాఖ అధికారులు ఉన్నారు.

## సెన్సెక్స్ 736 పాయింట్లు ర్యాలీ

**ముంబయి :** అమెరికా-ఇరాన్ దేశాల మధ్య కుదిరిన ప్రాథమిక శాంతి ఒప్పందంతో అంతర్జాతీయంగా చమురు ధరలు మూడు నెలల కనిష్టానికి పడిపోవడంతో దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఒక దశలో 1,200 పాయింట్లకు పైగా లాభపడినప్పటికీ.. చివరికి 736.38 పాయింట్ల లాభంతో 76,264.33 వద్ద ముగిసింది. నిఫ్టీ 231 పాయింట్లు పెరిగి 23,853.90కు చేరగా.. అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ 94.71 వద్ద నమోదయ్యింది.

# గోల్డ్ గోల్‌మాల్ నిగ్గు తేల్చండి

- కలెక్టరేట్ వద్ద జంగారెడ్డిగూడెం బాధితుల ధర్నా

**ప్రజాశక్తి - ఏలూరు అర్బన్**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచిలో గోల్డ్‌లోన్ బాధితులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం చలో ఏలూరు కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'మా బంగారాన్ని మాకు ఇప్పించండి' అంటూ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడాలో రైతులు, చిరు వ్యాపారులు, వృత్తిదారులు, ఇతరులు అనేక మంది తమ అవసరాల నిమిత్తం తాకట్టు పెట్టిన బంగారం బ్యాంకులో లేదని, ఆ బంగారం స్థానంలో ఇనుప వస్తువులు, సుద్ద ముక్కలు వంటివి పెట్టి బ్యాంకు అధికారులే దొంగతనం చేశారని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ లింగరాజు మాట్లాడుతూ బాధితులకు సిపిఎం అండగా ఉంటుందని ప్రకటించారు. బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారానికి గ్యారెంటీ లేకపోవడం దారుణమన్నారు. జిల్లా ఉన్నతాధికారులు యుద్ధ ప్రాతిపదిక బాధితుల బంగారాన్ని బాధితులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గోల్డ్‌లోన్ బాధితులు కొప్పుల సత్తిరెడ్డి, గెద్ద



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా బాధితులు

ఆంధ్ర ప్రసాద్, తలారి నందిని, ఆర్ దుర్గాభవాని, గోలి కృష్ణారెడ్డి, కోనా రాము తదితరులు మాట్లాడుతూ తాము తాకట్టు పెట్టిన బంగారం కనిపించడంలేదని, బ్యాంకు అధికారులే తమ బంగారాన్ని కాజేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం గోల్డ్ లోన్ బాధితులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఎం నాయకులు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ వెట్రిసెల్వి స్పందిస్తూ గోల్డ్‌లోన్ బాధితులకు బంగారం అందేలా బ్యాంక్ ఆఫ్ బరోడా రీజినల్ మేనేజర్ హాజరై ఇచ్చేలా చర్యలు చేపట్టాలని లీడ్ బ్యాంక్ మేనేజరును ఆదేశించారు. సమగ్ర విచారణ ధూరి చేస్తున్నామని న్యాయం చేస్తామని అయన చెప్పారు.

## నిబంధనల పాటించని కళాశాలలపై చర్యలు

- ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శికి ఎస్ఎఫ్ఐ వినతి

**ప్రజాశక్తి -అమరావతి బ్యూరో**

ఇంటర్ కళాశాలలలో దోపిడీ అరికట్టి, బోర్డు నిబంధనలు అమలు చేసేలా కఠినంగా వ్యవహరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు బోర్డు కార్యదర్శి రంజిత్ బాషాను ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్న కుమార్ సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో రోజురోజుకూ ఇంటర్మీడియట్ విద్య వ్యాపారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కళాశాలలు ఫీజులు, పుస్తకాలు తదితర పేర్లతో రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ అంశాలను జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా.. నిర్దక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఫీజు నియంత్రణ కోసం చట్టం చేయాలని కోరారు. అకాడమిక్ పేరుతో ఇంటర్ కళాశాలలు నిర్వహిస్తున్న వాటిని సీజ్ చేయాలని కోరారు. పెద్ద నగరాల్లో రోడ్డుకొక అకాడమీ పుట్టుకొస్తున్నాయని విమర్శించారు. వీటిలో కూడా అనేక పద్ధతుల్లో విలువ దోపిడీ కొనసాగుతుందని, తక్షణమే వీటిపై దృష్టి సారించాలని కోరారు. ఒక్క కళాశాల రిజిస్ట్రేషన్‌తో పలుచోట్ల అనుమతి లేకుండా అనధికారికంగా క్లాసులు నడుపుతూ విద్యను పెద్ద వ్యాపారంగా మార్చుతోని అందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. అన్ని కళాశాలలను పర్యవేక్షించి అక్రమాలకు ఆడేశాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

## బిబి గోల్డెన్ గోల్ డిపాజిట్ స్కీమ్ ప్రారంభం

**హైదరాబాద్ :** ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) రూ.3 కోట్ల లోపు పెట్టుబడుల కోసం ప్రత్యేక 555 రోజుల కాలపరిమితి గల 'బిఒబి గోల్డెన్ గోల్ డిపాజిట్ స్కీమ్'ను ప్రారంభించింది. ఈ పథకం కింద సాధారణ పౌరులకు 6.75 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.25 శాతం వడ్డీని ఆఫర్ చేస్తుండగా, ముందస్తు విత్‌డ్రా చేసుకునే వీలుతో పాటు నాన్-కాల్యుల్ డిపాజిట్లను ఎంచుకునే సూపర్ సీనియర్ సిటిజన్లకు గరిష్టంగా 7.40 శాతం వరకు వడ్డీ లభిస్తుందని ఆ బ్యాంక్ తెలిపింది.


## VSF PROJECTS LIMITED

CIN: L05005AP1992PLC014326
Registered Office: Sy.No.782 to 1236,
Ankulapatur Village Chilakur Mandal, Tirupathi District, AP - 524 412,
Phone: 040-23546894, Website: www.vsfprojectsltd.com, Email: vsfprojectsltd91@gmail.com

**POSTAL BALLOT NOTICE**

Notice is hereby given, pursuant to the provisions of Section 110 of the Companies Act, 2013 ("Act") read with Rule 20 and 22 of Companies (Management and Administration) Rules, 2014 as amended (the "Rules") including any statutory modification or re-enactment thereof for the time being in force, Regulation 44 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ("Listing Regulations"), Secretarial Standard-2 on General Meetings ("SS-2") and any other applicable laws and regulations, if any, for seeking approval of the Members of VSF Projects Limited (the "Company") for the resolutions proposed in the notice of Postal Ballot for voting through Electronic Voting (E-voting).

1. Company has completed dispatch of Notice of Postal ballot on Monday, 15th June, 2026 through email to all Members holding shares and who have registered their e-mail ids with the Company /RTA and holding shares as on Friday, 12th June, 2026.
2. The voting through postal ballot and evoting will commence at on Tuesday, 16th June, 2026 at 09.00 AM and will end on Wednesday, 15th July, 2026 at 05.00 PM
3. E-voting facility shall be disabled by CDSL after 05.00 PM on Wednesday, 15th July, 2026
4. The voting rights of members shall be in proportions to their shareholding in the Company as on Cut-off date for remote e-voting and postal ballot i.e., Friday, 05th June, 2026
5. Board of Directors have appointed Mohit Gurjar, Partner, PS Rao & Associates, Company Secretaries as Scrutinizer to scrutinize the remove e-voting process in a fair and transparent manner
6. In accordance with MCA Circulars and SEBI Circulars, physical copy of the Notice along with Postal Ballot Form and pre-paid business reply envelope will not be sent to the Members for this Postal Ballot. The communication of the assent or dissent of the Members would take place through the process of E-voting only.
7. The Notice of postal Ballot is available on the website of the Company (**www.vsfproject.com**), website of stock exchange (**www.bseindia.com**) where shares of the Company are listed
8. The procedure of evoting is provided in the notes to postal ballot notice. In case of query, you may also refer to FAQs on the website of CDSL
9. For any queries/grievances relating to remote e-voting, members may contact Mr. Lenin Babu, Company Secretary of the Company at the Corporate office of the Company 1018,9th floor, Vasavi MPM Grand ,Ameerpet, Hyderabad-500034, Tel: 040- 40102929,E-mail: **csvsfprojectsltd@gmail.com** Further, Members can also write an email to **helpdesk.evoting@cdslindia.com** regarding any queries or issues regarding remote e-voting.
10. The results of the Postal Ballot will be declared on or before Thursday, 17th July, 2026 along with the scrutinisers report, be communicated to Stock Exchanges and will also be posted on the website of the Company and on the website of CDSL.

BY THE ORDER OF THE BOARD
For **VSF Projects Limited**
Sd/-
**Bobba Narayana Murthy**
**Chairman and Managing Director**
(DIN: 00073068)

**Place: Hyderabad**
**Date: 15-06-2026**



**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, TADIPATRI**

O.S No: 475/2022

Between:-
Vykuntam Nageswaramma
@ Vykuntam Rakshitha
@ Kakarla Nageswaramma ...Plaintiffs
And
Kamani Venkateswara Reddy died by L.Rs ...Defendants

1. కామని ఆదిలక్ష్మి (D1)
2. కామని విష్ణువర్ధన రెడ్డి (D2)
3. కె.సాయిశేష (D3)

To,
కామని సాయిశేష
W/o కానాల హరినాథ్ రెడ్డి,
మగులూరు గ్రామం, రాజుపాలెం మండలం,
ప్రస్తుతం: ఖతర్ దేశంలో నివాసం.

పై ఆర్జీదారురాలు మీపైన ఈ కోర్టులో ప్రాంసరీ నోటు బాకీ నిమిత్తం రాబట్టుటకు మీపైన దావా దాఖలు చేసుకొని ఉన్నది. మీ పేరున నిమిత్తం 02-07-2026వ తేదిన 10:30 గంటలకు ఈ కోర్టునందు హాజరై మీ అభ్యంతరములు తెలుపుకోవలసియున్నది. లేని ఎడల మీ పరోక్షంలో తీర్పును చేయడమగును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఇట్లు
**పంపిని కొండయ్య**
వారిపరం వకీలు, అడిషనల్
సెల్ నెం: 9948238872



**DBS**

**వేలం నోటీసు**

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న ఖాతాలో లోన్ కమ్మకులు మా రిజిస్టెరర్ మరియు రిజిస్ట్రర్ ఆఫ్ కారణంగా రోసీయితే కూడా రిజిస్టర్ చేసిన పోస్టాను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ భాకాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సూచారం. దిగువ పేర్కొన్న వేలం తేదీకి లేదా అంతకు ముందు పూర్తి రుణ మొత్తం సెటిల్ కాకపోతే, తాకట్టు పెట్టిన వస్తువులు తదుపరి నోటీసు లేకుండా మరియు పూర్తి రుణ బకాయిలకు లోబడి ఇంచేలం ప్రైవేటు పద్ధతిలో విక్రయించబడుతుంది. పరిమాణాలు మరియు వివరాలు మెరుకు తిరి చెప్పుంచలో పరిమాణాలు మరియు రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతల మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేగాక, సరుదు రూల్ యొక్క రూల్ 8లో చదువుకున్న సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9లో చదువుకున్న సెక్షన్ 13(2) క్రింద సంక్షిప్తంగా అధికారాలను వినియోగించుకొని మీ/మా నోటీసు జారీచేసి, మరచ్చ దినము వినియించబడ్డాయి మరియు మీకు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేగాక, సరుదు రూల్ యొక్క రూల్ 8లో చదువుకున్న సెక్షన్ 13(4) క్రింద దినపత్రికలలో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించడం కొరక